ప్రజాశక్తి

గురువారం 16 అక్టోబర్ 2025

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

నగరానికి హంగులు



- నవంబర్ 14, 15న సిఐఐ భాగస్వామ్య సదస్సులు
- ప్రధాని మోడీకి ఆహ్వానం పలికిన సిఎం చంద్రబాబు
- బాబు హయాంలో విశాఖ వేదికగా 4వసారి..

ఎయు ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాట్లు...

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ మరో పారిశ్రామిక భాగస్వామ్య సదస్సుకు వేదికగా మారబోతోంది. నవంబర్ 14, 15 తేదీల్లో సిఐఐ భాగస్వామ్య సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఏయూ ఇంజినీరింగ్ గ్రౌండ్స్‌లో నిర్వహించడానికి సన్నాహాలను చేస్తోంది. ఈ నేపథ్యంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీని ఈ సదస్సులకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. విశాఖకు ఆయన వస్తే పనిలో పనిగా విశాఖ కేంద్రంగా రాబోతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయాన్ని విఎంఆర్‌డిఎ డెక్‌లో మోడీచే ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నట్లు భోగట్టా.

నగరం రూపు మార్చే ప్రయత్నాలు...

నగరంలోని సాగర తీరంలోగల రోడ్లన్నిటినీ చిన్న చిన్న మరమ్మతులకు నోచుకుంటున్నాయి. ప్రధాన కూడళ్లలో రంగులు, హంగులతో ముస్తాబవుతోంది. సిఎం చంద్రబాబు హయాంలో విశాఖ వేదికగా 2016 నుంచి 2018 వరకూ వరుసగా మూడేళ్లపాటు ఈ భాగస్వామ్య పారిశ్రామిక సదస్సులు జరిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత 2019 రాష్ట్ర ఎన్నికల్లో టిడిపి ఘోరంగా ఓటమి చెందింది. అయితే ఈసారి సిఐఐ సదస్సులు ప్రత్యేకతను సంతరించుకోబోతున్నాయి. గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థలు (గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్, ట్రైడెంట్, ఎఎన్ఎస్ఆర్) రాష్ట్రానికి ముఖ్యంగా విశాఖకు రాబోతున్న తరుణంలో సిఐఐ సదస్సుల్లో ఒప్పందాలు అమలుకు నోచుకుంటాయని పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకోవచ్చని 'కూటమి' ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఐతే గతంలో జరిగిన 3 సిఐఐ సదస్సుల్లో సుమారు రూ.25లక్షల కోట్లకు పైగా పెట్టుబడుల ఎంఒయులు విశాఖలో జరిగినా 10 శాతం లోపే అమలైనట్లు పారిశ్రామిక వర్గాలు అప్పట్లో వెల్లడించాయి.

జివిఎంసి రూ.33కోట్లు ఖర్చు...

ఈ సిఐఐ సదస్సుల నేపథ్యంలో రోడ్ల రిపేర్లు, రంగులు, హంగుల కోసం జివిఎంసి రూ.33కోట్లు ఖర్చుచేసేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. గతంలో కూడా జి-20 సదస్సు విశాఖలో జరిగిన సందర్భంగా జివిఎంసి నుంచే సుమారు రూ.70కోట్లకు పైగా ఖర్చును కేంద్రం చేయించింది. ఈ దఫా రాష్ట్ర ప్రభుత్వ వంతు వచ్చింది. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సైతం రూ.వందలకోట్లు చేసిన ఖర్చులో సగానికి పైగా జివిఎంసి, విఎంఆర్‌డిఎ పైనే పడిన సంగతి తెలిసిందే. 2026 ఫిబ్రవరిలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్‌ఆర్)ను భారత నౌకాదళం విశాఖ బీచ్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. సిఐఐ సదస్సులో

మిగతా 2లో..

'ఉక్కు'ను దెబ్బతీసే కుట్రలు నిలిపేయాలి

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉక్కును దెబ్బతీసే కుట్రలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలిపివేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, వి.కృష్ణారావుతో కలిసి జగదాంబ వద్ద గల సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గునాయుడు మాట్లాడుతూ, విశాఖ ఉక్కుకు కేంద్రం రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీ ఇచ్చి లాభాలు బాట పట్టిస్తామని ప్రకటించిందన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడలో విశాఖ ఉక్కు అధికారులతో సమీక్ష నిర్వహించి స్టీల్‌ప్లాంట్ ప్రగతిపథం వైపు దూసుకుపోతోందని, మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ప్రారంభించి ఉత్పత్తి పెంచామని, ప్లాంట్ అభివృద్ధికి పాటుపడుతున్నామని ప్రకటించారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ప్రకటనకు విశాఖ ఉక్కులో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందన్నారు. ఈ ఏడాది జూన్‌లో రెండు ఫర్నేస్‌లు రోజుకు 14 వేల టన్నులు స్టీల్ ఉత్పత్తి చేయగా, ప్రస్తుతం మూడు ఫర్నేస్‌లు పనిచేస్తున్నా 16 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోందని, 21వేల టన్నులు రావడంలేదని తెలిపారు. దీనికి ప్రధాన కారణం కేంద్ర ప్యాకేజీ నిధులను ముడిసరుకుకు, యంత్రాలకు, కార్మికుల జీతభత్యాలకు వినియోగించరాదని ఆంక్షలు పెట్టడమేనన్నారు. నాణ్యతలేని ముడిసరుకు ఐరన్‌ఓర్, పిల్లెట్స్, కోక్ వినియోగించడం వల్ల యంత్రాలు పాడైపోతున్నాయని, దీనివల్ల స్టీల్‌ప్లాంట్‌లో పూర్తిస్థాయి ఉత్పత్తి తీయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. నాణ్యమైన ఫినిష్డ్ మెటీరియల్ ఉత్పత్తికి పనికిరాక 30 వేల టన్నుల బ్లూమ్స్ పడివున్నాయని పేర్కొన్నారు. బయట నుండి పిల్లెట్స్ కొనుగోలు వల్ల ఉక్కు ఉత్పత్తి ఖర్చు పెరిగిపోయిందన్నారు. కన్వర్టర్-2 ముందుగా షట్‌డౌన్ చేయవల్సివచ్చిందని తెలిపారు. రోజుకు 20 వేల టన్నుల డస్ట్, బూడిద క్లీనింగ్ చేయాల్సిన కాంట్రాక్టు కార్మికులను తొలగించడంతో క్లీనింగ్ పనులు నిలిచిపోయి, బరువు పెరిగి సింటర్ ప్లాంట్‌లో కన్వేయర్ గ్యాలరీలు ఇటీవల కూలిపోయాయని, ఫలితంగా రోజుల తరబడి స్టీల్ ఉత్పత్తి నిలిచిపోయిందని చెప్పారు.

ఇటీవల స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన కేంద్ర

మిగతా 2లో..

'భారతరత్న' అబ్దుల్ కలామ్‌కు ఘననివాళి

వార్త 3లో..

మహిళ దారుణహత్య

వార్త 3లో..

గూగుల్ డేటా సెంటర్‌కు భూములివ్వం

వార్త 4లో..

బల్క్ డ్రగ్ ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించండి

వార్త 7లో..

విశాఖ పరిశుభ్రతపై షీ టీమ్స్ నిఘా

జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ

విశాఖ నగర పరిశుభ్రత, సుందరీకరణ, అభివృద్ధే ప్రాధాన్యంగా జివిఎంసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారవేసే వారిని గుర్తించేందుకు నగరంలో "షి" టీమ్స్ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్) నిరంతర నిఘాతో పనిచేస్తున్నాయని కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం తెలిపారు. విశాఖ నగర పరిశుభ్రతకు, పర్యావరణానికి, సుందరీకరణకు, ఆహ్లాద వాతావరణానికి భంగం కలిగించేలా పలువురు వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయాలు, నివాసితులు, సందర్శకులు బహిరంగ ప్రదేశాలలో, కాలువలలో, రోడ్లు, ఫుట్‌పాత్‌లపై వ్యర్థాలను పారవేస్తూ అశుభ్రపరుస్తున్నారని, వాటి నియంత్రణకు 'షి టీమ్స్'ను ఏర్పాటు చేశామన్నారు. వ్యర్థాలను పారవేసే వ్యాపారస్తులను, వాణిజ్య సముదాయాలను గుర్తించి రూ.1000 జరిమానాతో పాటు వారి వ్యాపార లైసెన్సులను రద్దు చేసే ప్రక్రియను, కాలనీలలో, రోడ్లపై , బహిరంగ ప్రదేశాలలో, కాలువలలో, ఫుట్‌పాత్‌లపై వ్యర్థాలు పారవేసే వారికి రూ.500 జరిమానా విధింపు ప్రక్రియను చేపట్టామని వివరించారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం, యాజమాన్యం కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, 2022 పిఆర్‌సి ఎరియర్స్ చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని, జీతాలలో ఉన్న వ్యత్యాసాలను తొలగించాలని, మీటర్ రీడర్లు, స్టోర్ హమాలీలకు పీస్ రేటు విధానాన్ని రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

జెఎల్‌ఎం గ్రేడ్ 2 ఆపరేటర్లకు రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే జీతాలు చెల్లించాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని, విద్యుత్ ప్రైవేటీకరణను విరమించేలా ప్రభుత్వంపై పవర్ జెఎసి ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేశారు.

బృహత్తర ప్రణాళిక రహదారులపై సమీక్ష

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విఎంఆర్‌డిఎ పరిధిలోని ముఖ్యమైన బృహత్తర ప్రణాళిక రహదారుల పనుల ప్రగతిపై విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి.ప్రణవ్‌గోపాల్ అధికారులు, గుత్తేదారులతో బుధవారం విఎంఆర్‌డిఎ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా భోగాపురం విమానాశ్రయాన్ని అనుసంధానించే రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రణవ్‌గోపాల్ సూచించారు. జివిఎంసితో సమన్వయం చేసుకుంటూ టిడిఆర్‌లు లబ్ధిదారులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం క్లియర్‌గా ఉన్న మేరకు పెగ్ మార్కింగ్ చేసి పనులు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అటవీశాఖకు చెందిన భూములున్న రహదారి మార్గాల్లో అనుమతులు వేగంగా వచ్చే విధంగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించాలని, 15 రోజులకొకసారి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి.ప్రణవ్‌గోపాల్

మొదటి పేజీ తరువాయి..

నగరానికి హంగులు...

నావికాదళం భాగస్వామ్యం కానప్పటికీ ప్రస్తుతం జరుగుతోన్న పనులు, నగరానికి రంగులు, హంగులు ఐఎఫ్‌ఆర్‌కూ పనికొస్తాయన్న వాదన అధికారుల్లో వ్యక్తమవుతోంది.

విశాఖలో బాబు హయాంలో 4వ సారి...30వ ఎడిషన్...

సిఐఐ భాగస్వామ్య సదస్సు 2025 నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ నగరం వేదిక కావడం నాలుగో సారి అని చెప్పొచ్చు. 30వ ఎడిషన్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత ప్రభుత్వ వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి) భాగస్వామ్యంతో సిఐఐ పార్టనర్‌షిప్ సదస్సును ఎయు ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించతలపెట్టారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, పాలసీ మేకర్స్, అకడమిషియన్లకు ఈ సదస్సుల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్స్‌ఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, గ్లోబల్ ట్రేడ్‌లో దేశం వాటా పెరగడం ఈ సదస్సుల లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంటుంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో దేశం ఆదర్శంగా ఉందని, విశాఖ జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ, విశాఖ గ్రామీణ ప్రాంతం ముడసర్లోవ, రాంబిల్లి ప్రాంతాల్లో గూగుల్ ఎఐ ఇన్‌ఫ్రా డేటా సెంటర్ కోసం వందల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. రాష్ట్రం ఈ సంస్థకు ఎనర్జీ రాయితీలను అందిస్తోంది. అదాని ఎనర్జీ సహకారంతో విశాఖకు రాబోతున్న తరుణంలో సిఐఐ సదస్సుల నిర్వహణ, సక్సెస్ చేయాలనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెడుతున్నట్లు తెలుస్తోంది.

'ఉక్కు'ను దెబ్బతీసే కుట్రలు నిలిపేయాలి

ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ ఉక్కు యంత్రాలు 35 సంవత్సరాల క్రితం నాటివని, వీటి మెయింటినెన్స్ సక్రమంగా చేయక ఉత్పత్తికి అవరోధాలు ఏర్పడుతున్నాయని స్వయంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. అయినా ప్రభుత్వంలో చలనంలేదన్నారు. గత 25, 30 సంవత్సరాల నుండి మంచి స్కిల్స్‌తో పనిచేస్తున్న అధికారులను, ఉద్యోగులను విఆర్ఎస్ పేరుతో, నైపుణ్యం గల 5 వేలమంది కాంట్రాక్టు కార్మికులను అదనపు మేన్‌పవర్ పేరున ప్రభుత్వం తొలగించిందన్నారు. 2024 అక్టోబర్ నాటికి 12,600మంది పర్మినెంట్ కార్మికులు ఉండగా నేడు 9500మందికి తగ్గించేశారని తెలిపారు. 2024 అక్టోబర్ నాటికి 14000 మంది కాంట్రాక్టు కార్మికులుండగా వారిని కూడా 9500 మందికి తగ్గించేశారన్నారు. ఉన్న కార్మికులపై పనిభారం, పనిగంటలు పెంచారని తెలిపారు. కార్మికులపైన, ఉక్కు ఉద్యమంపైన పోలీస్ నిర్బంధం పెంచారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో 1000 మంది కాంట్రాక్టు కార్మికులను తగ్గింపునకు సిద్ధపడుతున్నారని తెలిపారు. పాత కార్మికుల స్థానంలో ఇతర రాష్ట్రాల కార్మికులను వినియోగిస్తున్నారని, ప్రమాదాలు పెరిగి ఇటీవల కాలంలో 7గురు కార్మికులు మరణించారని, ఆయా కుటుంబాలు రోడ్డునపడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు.

పర్మినెంట్ కార్మికులకు గత సంవత్సర కాలంలో 300 శాతం జీతాలు ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టు కార్మికులు పోరాడి సాధించుకున్న నెలకు రూ.2400 అలవెన్సులు టెండర్లు మారిన సందర్భంలో తొలగిస్తున్నారని తెలిపారు. కొత్త కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయడంలేదన్నారు. ప్యాకేజీ, ప్లాంట్ అభివృద్ధి మాటలతో మోడీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూడబలుక్కొని ప్రజలను మోసగించి ప్లాంట్‌ను దెబ్బతీసే కుట్రలను తీవ్రం చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కుకు సొంతగనులు కేటాయించి, యంత్రాల మరమ్మత్తులు, కొత్తయంత్రాలు కొనుగోలుకు, కార్మికుల జీతభత్యాలు చెల్లింపునకు, తొలగించిన 5 వేల మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకొనుటకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

ట్రాక్ మెయింటెయినర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ట్రాక్ మెయింటెయినర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రైల్వే డిఆర్ఎం కార్యాలయం ఆవరణలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ వాల్తేరు డివిజన్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ వాల్తేర్ డివిజన్ జోనల్ ప్రెసిడెంట్ ఆర్‌విఎస్ఎస్.రావు, డివిజనల్ కో-ఆర్డినేటర్ పి.రామమోహనరావు మాట్లాడుతూ, ట్రాక్ మెయింటెయినర్లకు వేధింపులను ఆపాలని, పెట్రోలింగ్ బీట్‌ను 20 కిలోమీటర్ల నుండి 12 కిలో మీటర్లకు తగ్గించాలని, 10 శాతం ఇంటెక్ కోటా ఇవ్వాలని, అన్ని ట్రాక్ మెయింటెయినర్ల ప్రమోషన్లుకు జనరల్ డిపార్ట్మెంటల్ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ (జిడిసిఇ), డిపార్ట్‌మెంటల్ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ (ఎల్‌డిసిసి) అవకాశాలు కల్పించాలని, రైల్వే బోర్డు మార్గదర్శకాల ప్రకారం భద్రతా కిట్‌ల సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఎంకు వినతి పత్రం సమర్పించారు.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

కిస్నా డైమండ్స్, గోల్డ్ షోరూం ప్రారంభం



ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సంపత్ వినాయక గుడి ఎదురుగా 'కిస్నా డైమండ్స్, గోల్డ్ జ్యువెలరీ' షోరూమ్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ గ్రూప్ కిస్నా డైమండ్స్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఘన శ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ, హరికృష్ణ గ్రూపునకు చెందిన కిస్నా 2005 నుంచి ప్రసిద్ధ ఆభరణాల బ్రాండ్ అన్నారు. రిటైలర్లకు విస్తృతంగా డైమండ్స్ పంపిణీ చేస్తూ దేశంలోనే అతి పెద్ద డైమండ్ జ్యువెలరీ బ్రాండ్‌గా నిలిచామన్నారు. 1992వ సంవత్సరంలో మొదటి స్టోర్‌ను సిలిగురిలో ప్రారంభించి, తర్వాత హైదరాబాద్‌తో సహా దేశంలోని పలు నగరాలలో ప్రారంభించామని చెప్పారు. వినియోగదారులకు సర్టిఫైడ్ ఆభరణాలను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 102 షోరూమ్‌లు ఉన్నాయని తెలిపారు. ఫ్రాంచైజీ యజమాని అంబికా జ్యువెలరీ రాంబాబు మాట్లాడుతూ, కిస్నా ఓపెనింగ్ సందర్భంగా మేకింగ్ ఛార్జీలలో డైమండ్ జ్యువెలరీపై 75 శాతం, గోల్డ్ జ్యువెలరీపై 25 శాతం తగ్గింపు ఉందని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలుపై ఉచిత కూపన్లు కలవన్నారు. ఈ నెల 19వ తేదీన నిర్వహించే లక్కీ డ్రాలో బైక్, నవంబర్ 1న నిర్వహించే లక్కీ డ్రాలో కారు గెలుపొందవచ్చని తెలిపారు. షోరూమ్ ప్రారంభంలో సినీ నటులు రేఖా బోజ్, లావణ్య, మోడల్స్ సత్య, జయంతి సందడి చేశారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేయాలని కోరుతూ బుధవారం అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా,ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, ఎం. యుగంధర్ మాట్లాడుతూ, ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలను ఎన్‌డిఎ ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయిందని, కూటమి నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక హోదా నినాదాన్ని పాతాళానికి తొక్కేలా చేశారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తిగా కార్పొరేటు కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తోందని, దీనిలో భాగంగానే విఆర్ఎస్, కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు, ప్లాంట్‌లో ఉద్యోగాలు కుదిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణను విరమించుకోవాలని, లేకుంటే విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాస్, వై.రాంబాబు, కొమరం సందీప్, శివ, యు.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ: కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 'టూ వీలర్ సర్వీస్ టెక్నీషియన్' కోర్సులో మూడు నెలల ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి టి.చాముండేశ్వరరావు తెలిపారు.ఈ శిక్షణకు 10వ తరగతి లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువకులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కల అభ్యర్థులు తక్షణమే పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 23 తేదిన ఈ శిక్షణప్రారంభమవుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ డి.రామకృష్ణ 99487 68778ను సంప్రదించాలని సూచించారు.

డిజిటల్ లావాదేవీలపై అప్రమత్తం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : పండుగలు, వేడుకలు, సీజన్ షాపింగ్ కార్యకలాపాలు పెరుగుతున్న సమయంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో డిస్కౌంట్లు, పరిమితకాల సేల్‌లు, క్యాష్‌బ్యాక్ ప్రమోషన్లు ఉంటాయని, వీటిలో మోసపూరిత ప్రకటనలు కూడా ఉంటాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి డిజిటల్ లావాదేవిల నియంత్రణ సంస్థ ఎన్‌పిసిఐ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ అఫ్ ఇండియా) అధికారి దిలీప్ అస్బే తెలిపారు. విశాఖపట్నం వేదికగా బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రజలు డిజిటల్ లావాదేవిలు నిర్వహించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. డిజిటల్ లావాదేవీలు నిర్వహించేటప్పుడు అధికారిక యాప్‌లు వెబ్ సైట్‌లతోనే షాపింగ్ చేయాలని చెప్పారు. ఉచిత ఓచర్లు, క్యాష్ బ్యాక్, వాగ్దానాలను నిశితంగా పరిశీలించాలని, వాటితో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తప్పుడు సందేశాలను నమ్మి మోసపోవద్దని సూచించారు.

కాలిఫోర్నియా బాదంతో పోషకాలు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : ప్రోటీన్, ఫైబర్, గుండెకు ఆరోగ్యకరమైన కొవ్వు సమృద్ధిగా ఉండే బాదం సంపూర్ణమైన ఆహారం అని పోషకాహార నిపుణులు మధుమిత కృష్ణన్ తెలిపారు. కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, కాల్షియం, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, విటమిన్ ఇ వంటి 15 అవసరమైన పోషకాలు ఉన్నాయన్నారు.

విద్యార్థుల రక్షణకు కమిటీపై హర్షం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యల నివారణ చర్యలకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 13 మందితో ప్రభుత్వం కమిటీని ఏర్పాటుచేయటం పట్ల రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ వేదిక అడ్వైజర్ నరవ ప్రకాశరావు హర్షం తెలిపారు. కమిటీలో పేరెంట్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటే మంచి అభిప్రాయాలు వస్తాయని అభిప్రాయపడ్డారు.

శివాలయాల్లో కార్తీకమాసం ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కార్తీక మాసోత్సవాల సందర్భంగా శివాలయాల్లో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి బుధవారం ఉప కమిషనర్ కార్యాలయంలో దేవదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 22 నుండి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న శివాలయాల్లో ప్రత్యేక క్యూ లైన్లు, వృద్ధులకు వీల్ చైర్లు, పిల్లలకు పాలు, బిస్కెట్లు అందజేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా ఇన్‌ఛార్జి సహాయ కమిషనర్ డివివి ప్రసాదరావు, ఉప కమిషనర్ కార్యాలయం సూపరింటెండెంట్ ఎస్.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform to General Public that I lost my LAND document ie, Regd. Sale deed (Link Document) vide Document No.2489/2007 while travelling from Nakkapalli village to SRO, Nakkapalli. A complaint to this extent was also lodged at Station House officer, Nakkapalli On that full-fledged enquiry was conducted by Police concerned and reported that vide Certificate No. MLD012500569122, dt.28-09-2025, document was not traced out in spite of all their efforts to trace it out. In view of the circumstances I humbly requests the General public at large in case such Document is found it is to be handed over at the below mentioned my address.

PYDA SRINIVAS
Cell No.7285989596.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, BHEEMUNI PATNAM
E.P. No. 55/2023 in O.S. No. 205/2022

Between:
Koyya Bangaru Chitti reddy ...DHr/ plaintiff
And:
1. Bontha Karthik
2. Vadapilli shilpa
...JDrs/Defendants

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషనులో డిక్రీ బాకీ+వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటార్ల యొక్క ఈ క్రింది షెడ్యులు ఆస్తిని తే.04-11-2025 దీన వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తే.04-11-2025 దీ ఉదయం గం.10-30 ని॥ల నుండి సా॥ 5.00 గంటల మధ్య** సమయంలో వేలం వేయుదురు. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గలవారు పై తేదీన, పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొన వచ్చునని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE PROPERTY

Visakhapatnam District, Bheemunipatnam Mandel, Tatituru Village, D.No.5-896, Assessment No.896, Sy. No.130/2, Nature of property: Tiled house, Extent: 55.55 sq. yards is bounded as follows: **East** : Joint Rastha, **South** : Joint Rastha, **West** : RCC Slabbed house of Akiri Appala konda, **North** : Rastha.

DHR Value : Rs. 8,00,000/-
Amin Value : Rs. 9,50,000/-
JDr Value : Not Furnished

(By order of the Hon'ble court)
N. JANARDHANA RAO
Advocate, Bheemunipatnam
Visakhapatnam District.
Cell No. 8332889953

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, BHEEMUNI PATNAM
E.P. No. 56/2023 in O.S. No. 206/2022

Between:
Kamaraju Sahu ...DHr/ plaintiff
And:
1. Bontha Karthik
2. Vadapilli shilpa
...JDrs/Defendants

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషనులో డిక్రీ బాకీ+వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటార్ల యొక్క ఈ క్రింది షెడ్యులు ఆస్తిని తే.04-11-2025 దీన వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తే.04-11-2025 దీ ఉదయం గం.10-30 ని॥ల నుండి సా॥ 5.00 గంటల మధ్య** సమయంలో వేలం వేయుదురు. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గలవారు పై తేదీన, పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొన వచ్చునని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE PROPERTY

Visakhapatnam District, Bheemunipatnam Mandel, Tatituru Village, D.No.5-896, Assessment No.896, Sy. No.130/2, Nature of property: Tiled house, Extent: 55.55 sq. yards is bounded as follows: **East** : Joint Rastha, **South** : Joint Rastha, **West** : RCC Slabbed house of Akiri Appala konda, **North** : Rastha.

DHR Value : Rs. 8,00,000/-
Amin Value : Rs. 9,50,000/-
JDr Value : Not Furnished

(By order of the Hon'ble court)
N. JANARDHANA RAO
Advocate, Bheemunipatnam
Visakhapatnam District.
Cell No. 8332889953

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, BHEEMUNI PATNAM
E.P. No. 57/2023 in O.S. No. 198/2022

Between:
Bandaru Yellaji ...DHr/ plaintiff
And:
1. Bontha Karthik
2. Vadapilli shilpa
...JDrs/Defendants

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషనులో డిక్రీ బాకీ+వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటార్ల యొక్క ఈ క్రింది షెడ్యులు ఆస్తిని తే.04-11-2025 దీన వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తే.04-11-2025 దీ ఉదయం గం.10-30 ని॥ల నుండి సా॥ 5.00 గంటల మధ్య** సమయంలో వేలం వేయుదురు. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గలవారు పై తేదీన, పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొన వచ్చునని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE PROPERTY

Visakhapatnam District, Bheemunipatnam Mandel, Tatituru Village, D.No.5-896, Assessment No.896, Sy. No.130/2, Nature of property: Tiled house, Extent: 55.55 sq. yards is bounded as follows: **East** : Joint Rastha, **South** : Joint Rastha, **West** : RCC Slabbed house of Akiri Appala konda, **North** : Rastha.

DHR Value : Rs. 8,00,000/-
Amin Value : Rs. 9,50,000/-
JDr Value : Not Furnished

(By order of the Hon'ble court)
N. JANARDHANA RAO
Advocate, Bheemunipatnam
Visakhapatnam District.
Cell No. 8332889953

'భారతరత్న' అబ్దుల్ కలామ్‌కు ఘననివాళి



చంద్రపాలెం ఉన్నతపాఠశాలలో కలాంకు నివాళి

ప్రజాశక్తి- కరాస: మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకుని బుధవారం డిఆర్‌డిఒ, ఎన్‌ఎస్‌టిఎల్‌లో కలాం విగ్రహానికి సంస్థ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్, వర్క్స్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ హెచ్‌ఎన్ దాస్, ఇతర పూలమాల వేసి నివాళి లర్పించారు. ఎన్‌ఎస్‌టిఎల్‌తో కలాంకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సంస్థ సిఐ యూనియన్ అధ్యక్షుడు ఎ సునీల్ , వర్క్స్ కమిటీ కార్యదర్శి జి .నాగభూషణం, వైస్ ఛైర్మన్ సిహెచ్ ప్రసన్న కుమార్, శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. డైట్ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ జిఎస్ నాగేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ విష్ణుమూర్తి, ఐక్యూఎసి కోఆర్డినేటర్ బి ప్రసాదరావు, అధ్యాపకులు పాల్గొన్నారు

కొమ్మాది/మధురవాడ : స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలలో టిడిపి యువనేత గంటా రవితేజ పాల్గొని, కలాంకు నివాళి లర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం జంక్షన్‌లో గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వాహకులు రూపాకుల రవికుమార్ ఆధ్వర్యంలో మండల బిజెపి కార్యాలయ ఆవరణలో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళి లర్పించారు. బిజెపి మండల అధ్యక్షురాలు తమటపు నాగమణి పాల్గొన్నారు.

ములగాడ : స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. కాలేజీ ఏర్పాటై 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా 50స్టాళ్లతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్‌ఐఒ పి. మురళీధర్ ప్రారంభించారు. స్థానికులకు 50మొక్కలను పంపిణీ చేశారు సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, అధ్యాపకులు సిస్టర్ సంధ్య విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అనకాపల్లి : అనకాపల్లి దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం



అనకాపల్లి డైట్‌లో కలాం విగ్రహానికి నివాళులు

94వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏ కిరణ్ కుమార్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక ఎఎంఎఎల్ కళాశాలలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పి.అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు. సిద్దార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జార్జి క్లబ్ ఎదురుగా ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వినకోట నీలేష్ గుప్తా, బొడ్డ సోమరాజు, అయ్యగారు వెంకటరమణ మూర్తి పాల్గొన్నారు.

అవంతి విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి -తగరపువలస : యోగా, కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన అవంతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులను సంస్థ ఛైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రియాంక అభినందించారు. బెంగుళూరులో సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ యోగా పోటీలకు ఎంపికైన సిఎస్‌సి విద్యార్థిని జె తేజశ్రీని, అలాగే కర్ణాటక బెల్గవి రాణి చిన్నమ్మ యూనివర్సిటీలో కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన ఇఇఇ విద్యార్థి కె ప్రసాద్‌ను బుధవారం అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ చంద్రశేఖర్ పాల్గొన్నారు

చెత్త సేకరణకు వీల్‌కార్టల పంపిణీ

ప్రజాశక్తి- కొమ్మాది : జివిఎంసి రెండో జోన్ పరిధిలోని 15 సచివాలయాలకు రెండేసి చొప్పున చెత్త సేకరణకు 30వీల్‌కార్ట్‌లను ఐదో వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంహెచ్ఒ డాక్టర్ రాజా రవికుమార్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కాకర శ్రీనివాస్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

అబ్బురపరచిన 'బాడీ వండర్స్' అనాటమీ ప్రదర్శన

ప్రజాశక్తి- మధురవాడ : ప్రపంచ అనాటమీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) అనాటమీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం 'బాడీ వండర్స్' పేరుతో అనాటమీ ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించింది. జిమ్‌సర్ అనాటమీ మ్యూజియంలోని మానవ అవయవ నమూనాలు, ప్రోసెక్షన్స్, 3డి మోడల్స్,శరీర వ్యవస్థలను ఆరు స్టేషన్లుగా విభజించి ప్రదర్శించారు. మానవ దేహాన్ని డిసెక్షన్ చేయక ముందు, తరువాత పరిస్థితులపై విద్యార్థులకు చూపించి వివరించారు. వైద్య విద్యార్థులు తయారు చేసిన 3డి క్లే మోడల్స్, చార్ట్స్ ప్రదర్శించారు .కార్యక్రమంలో నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన 500 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, సందర్శకులు పాల్గొన్నారు. విద్యార్థులు మానవ శరీర నిర్మాణంలోని విశిష్టతను గమనించి ఆశ్చర్యపోయారు. జిమ్‌సర్ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి



ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

ప్రోత్సాహం అందించగా, డీన్ డాక్టర్. ఎస్‌పి. రావు ప్రదర్శనను ప్రారంభించారు. అనాటమీ విభాగాధిపతి డాక్టర్ ఎం.పి. పద్మిని, వైస్ ప్రిన్సిపల్ (అకడమిక్స్) డాక్టర్ రమణారావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : మేడిపండులాంటి జాతీయ నూతన విద్యావిధానంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్య దూరమై, వారి చౌకబారు లేబర్‌గా మారే ప్రమాదం ఉందని, దీన్ని వ్యతిరేకించాలని డాక్టర్ సుబ్బయ్య పిలుపునిచ్చారు. బుధవారం పౌర గ్రంథాలయంలో జిల్లా అధ్యక్షుడు పి.విశ్వనాథ అధ్యక్షతన పిడిఎస్ఒ విశాఖ జిల్లా మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సుబ్బన్న మాట్లాడుతూ, నాలుగేళ్ల డిగ్రీ, హానర్స్ కోర్సుతో ఉచిత నిర్బంధ విద్యను దూరం చేశారన్నారు. క్రమబద్ధీకరణ పేరుతో 50 వేల కళాశాలలను 15వేలకు కుదించడంతో మూడువేల కంటే తక్కువ విద్యార్థులున్న ఉన్నతవిద్యాసంస్థలు, యూనివర్సిటీలు మూతబడతాయన్నారు..రాష్ట్ర అధ్యక్షులు ఎన్.భాస్కర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పది వైద్యకళాశాలలను పిపిపి విధానంలో ప్రయివేటుకు 33ఏళ్లకు లీజుకివ్వడం ద్వారా పేదలకు వైద్యవిద్య దూరమౌతుందన్నారు.గత వైసిపి ప్రభుత్వమే జిఒ 107, 108 ద్వారా సెల్ఫ్‌ఫైనాన్స్ కోటాను ప్రవేశపెట్టి, ఎస్‌సి,ఎస్‌టి, బిసిలకు వైద్య విద్యను దూరం చేసిందన్నారు. . జిల్లా కార్యదర్శి వి లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీకాలేజీలు, హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కమిటీ ఎన్నికలో అధ్యక్ష కార్యదర్శులుగా పి. విశ్వనాథ్, వి. లక్ష్మి ఉపాధ్యక్షులుగా సతీష్ కుమార్, సహాయ కార్యదర్శిగా యు. జానకి, కోశాధికారిగా యమున, జిల్లా కమిటీ సభ్యులుగా లక్ష్మణ్, భాగ్య, తేజ, తులసి, దుర్గా ప్రసాద్, వసంత్ ఎన్నికయ్యారు.



గీతం విద్యార్థుల కూచిపూడి నృత్యప్రదర్శన

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

గీతం వర్సిటీలో ఘనంగా వెంపటి చినసత్యం జయంతి

ప్రజాశక్తి- మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పద్మభూషణ్ వెంపటి చినసత్యం జయంతి, ప్రపంచ కూచిపూడి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగానికి చెందిన సుమారు 50 మంది విద్యార్థులు సంప్రదాయ కూచిపూడి దుస్తుల్లో ప్రఖ్యాత కూచిపూడి నృత్య రూపాలైన బ్రహ్మాంజలి, భామాకలాపం, తిల్లానా, కృష్ణ శబ్దం వంటి నృత్యాలను ప్రదర్శించి, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా విభాగం కోఆర్డినేటర్ డాక్టర్. కె. మాల్యద మాట్లాడుతూ, ఆంధ్రాలో పుట్టిన కూచిపూడి నాట్యశైలిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుకు తీసుకెళ్లిన పద్మభూషణ్ వెంపటి చినసత్యం పాత్రను వివరించారు. భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని, కళలను పరిరక్షిస్తూ, విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించి అనుకరించేలా గీతం వర్సిటీ తీసుకుంటున్న చర్యలను వివరించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలకు డాక్టర్ మాల్యద, డాక్టర్ ఆదిత్య ఎ. శ్రీహరి, డాక్టర్ లక్ష్మీ సూర్య తేజ, డాక్టర్ పి. నిర్మల్ హరీష్, ఆనంద్, వోకల్, మృదంగం, నట్టువాంగం వాయిద్యాలతో నాట్య సంగీత సహకారం అందించారు .ముఖ్యఅతిథి కూచిపూడి నాట్యాచార్యురాలు టేకుమల్ల సీతారామస్వామి కళా ప్రదర్శనలను ప్రశంసించారు. వారిని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ సుష్మారాజ్, సీనియర్ అధ్యాపకురాలు డాక్టర్ బి. నళిని ఘనంగా సత్కరించారు.

నేరాలు ఘోరాలు

మహిళ దారుణహత్య

ప్రజాశక్తి-సీతమ్మధార : నగరంలోని అక్కయ్యపాలెం చెక్కుడురాయి భవనం సమీపంలో బుధవారం సాయంత్రం ఒక మహిళ హత్యకు గురైంది ఇంటి సమీపంలో ఉన్న ఓ వ్యక్తి కత్తితో మహిళ గొంతు కోసి చంపినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలివి. శ్రావణి సంధ్య (30)అనే వివాహిత భర్తతో గొడవలు కారణంగా ఇద్దరు కొడుకులతో వేరేగా నివసిస్తోంది. బంధువుల ఆర్థిక సహాయం, మతిస్థిమితం లేనికొడుకుకు వచ్చే పింఛను డబ్బులతో జీవనం సాగిస్తున్నారు. సమీపంలో ఉన్న కార్పెంటర్ శ్రీనివాస్ ఆమెతో గతంలో గొడవ పడ్డాడు. అప్పటినుంచి మహిళపై కక్ష పెంచుకున్న శ్రీను, బుధవారం సాయంత్రం శ్రావణిసంధ్య వాకింగ్‌కు వెళుతుండగా, మద్యం మత్తులో వెనకనుంచి కత్తితో పీక కోసి పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది స్థానికుల నుంచి అందిన సమాచారం మేరకు సిఐ ఉమాకాంత్, ఎస్ఐ వెంకటరావు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సిఐ ఉమాకాంత్ తెలిపారు.

గోస్తనీలో గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక గోస్తనీ తీరంలో మంగళవారం గల్లంతైన తమ్మి న శ్రీను ఆచూకీ కోసం బుధవారం ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు బుధ వారం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం స్థానిక బాలాజీ నగర్‌లో నివాసముంటున్న శ్రీను బావ పిసా త్రిమూర్తులు ఆత్మహత్య చేసుకోగా, ఆయన అంత్యక్రియలకు కోసం వెళ్లిన బావమరిది తమ్మిన శ్రీను(30) గోస్తనీలో తల స్నానానికి దిగారు. ఇటీవల కురిసిన వర్షాలతో నదీ ప్రవాహం ఉధృతంగా ఉండడంతో అందరూ చూస్తుండగానే ప్రవాహంలో కొట్టుకు పోయారు.అక్కడున్నవారు రక్షించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో.వెంటనే చిట్టి వలస అగ్నిమాపక సిబ్బందికి , భీమిలి పోలీసులకు సమాచారం అందించారు . బోట్ల ద్వారా నదిలో గాలింపు చర్యలు చేపట్టినా. గల్లంతైన వ్యక్తి ఆచూకీ లభించలేదు. దీంతో స్థానిక బాలాజీ నగర్‌లో శ్రీను కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

బాణసంచా అక్రమ నిల్వలపై దాడులు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ప్రాంతంలో బాణసంచా అక్రమ నిల్వలు, అమ్మకాలపై బుధవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి, సరుకును సీజ్ చేశారు. న్యూపోర్ట్ పోలీసు స్టేషన్ పరిధిలోని కొత్త దిబ్బపాలెం ఆర్‌హెచ్ కాలనీలో వడ్డ అప్పలరాజు వద్ద రూ.40 వేలవిలువైన సరుకును, గాజువాక పోలీసు స్టేషన్ పరిధిలోని హైస్కూల్ రోడ్‌లో బొద్దు గాంధీ వద్ద రూ.ఒక లక్ష విలువైన సరుకు. స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించం

డిఎంహెచ్ఒ డాక్టర్ జగదీశ్వరరావు



రికార్డులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి- సీతమ్మధార : విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసినా, సమయపాలన పాటించకపోయినా శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు హెచ్చరించారు. బుధవారం విద్యుత్ నగర్ యుపిహెచ్‌సిని ఆకస్మికంగా సందర్శించారు. వైద్యాధికారి, మహిళా సూపర్‌వైజర్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. వైద్య ఆరోగ్య సిబ్బంది క్షేత్ర సందర్శనకు వెళితే మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అత్యధికశాతం అభ ఐడి పెండింగ్‌లో ఉన్న వైద్యాధికారి, సిబ్బంది సాయంత్రం విధులు ముగిసిన తర్వాత తనను కలవాలని ఆదేశించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 10వ వార్డు జాతీయరహదారి సమీపంలో రూ 18 లక్షల జివిఎంసి నిధులతో నిర్మించనున్న రిటర్నింగ్ వాల్‌కు బుధవారం స్థానిక వార్డు కార్పొరేటర్ మద్ది రామలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి,10వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, బిజెపి అధ్యక్షులు దొంతల రమణ, వార్డు కార్యదర్శి వేముల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్లు చనుమోలు శ్రీనివాసరావు ,తోడిగంజి అప్పలనాయుడు పాల్గొన్నారు

వేపగుంట : 52వ వార్డులో పలు అభివృద్ధి పనులకు మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ శంకుస్థాపన చేశారు. రూ.90లక్షలతో పాత కరాస జివిఎంసి ప్రైమరీ పాఠశాల అదనపు భవనం, న్యూ కరాస రజకవీధి సామాజిక భవనం మొదటి అంతస్తు నిర్మాణం, తదిర పనులకు శంకుస్థాపన చేశారు. వార్డు అధ్యక్షులు జియ్యాని మారుతి, వెదుళ్ల శ్రీను, సింహాద్రి పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష వితరణ

ప్రజాశక్తి- వేపగుంట : సింహాద్రి అప్పన్న నిత్యాన్నదానం పథకానికి విశాఖపట్నం కెఆర్‌ఎం కాలనీకి చెందిన బి.మాధవరావు దంపతులు బుధవారం రూ.1,00,001 నగదు విరాళం అందించారు.. విరాళాన్ని డొనేషన్ కౌంటర్‌లో చెల్లించి రశీదు పొందారు. దాతకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి పి. సునీల్ కుమార్, పిఆర్ఒ నాయుడు బాండును అందజేశారు.అనంతరం దాత కుటుంబసభ్యులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆలయ పర్యవేక్షణాధికారి బి.సత్య శ్రీనివాస్‌కు స్వామి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.

ఇళ్ల పట్టాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే గంటాకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ హేమలత

ప్రజాశక్తి-కొమ్మాది: జివిఎంసి ఐదవ వార్డు సమస్యలపై స్థానిక కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత బుధవారం స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి విన్నవించి, వినతి పత్రం అందజేశారు. ట్రాఫిక్‌తో నిత్యం రద్దీగా ఉండే మధురవాడ రైతు బజార్ వద్ద శివశక్తినగర్ నుంచి ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. 296, 388 జీఒల్లద్వారా మంజూరైన పట్టాలకు ఇతర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా, వార్డు పరిధిలో ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు జరగనందున స్థానికులు ఆందోళన చెందుతున్నారని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

1985లో అప్పటి ప్రభుత్వం మధురవాడ సర్వే నెంబర్ 30, 31(గణేష్ నగర్)లో నిరుపేదలకు ఇడబ్ల్యుఎస్ లేఔట్ వేసి నివాస స్థలాలు ఇచ్చిందని, అయితే రెవెన్యూ రికార్డుల్లో ఆ స్థలం గెడ్డవాగుగా ఉండడంతో ఇపుడు ఆయా పట్టాలు రిజిస్ట్రేషన్ జరగక తిరస్కరణకు గురౌతున్నాయన్నారు అలాగే 2019 తర్వాత ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారికి జిఒ 30 ప్రకారం పట్టాలు మంజూరుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించినా, ఇక్కడ అమలు కావడం లేదన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే గంటా స్పందించి, సత్వరమే రెవెన్యూ అధికారులతో ఫోనులో మాట్లాడి తగు సూచనలు చేశారు. టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు పాల్గొన్నారు.

గూగుల్ డేటా సెంటర్‌కు భూములివ్వం

- ఆర్‌డిఒ, ఎసిపి, ఇతర అధికారులకు స్పష్టం చేసిన తర్లువాడ దళిత రైతులు



ఆర్‌డిఒ, ఎసిపితో మాట్లాడుతున్న దళిత రైతులు, సిపిఎం నేతలు

ప్రజాశక్తి -ఆనందపురం : గూగుల్ డేటాసెంటర్‌కు పచ్చని తమ సాగుభూములను ఇచ్చేది లేదని మరోమారు తర్లువాడ దళిత రైతులు స్పష్టం చేశారు. బలవంతంగా భూములను తీసుకోవాలని చూస్తే ఊరుకోబోమన్నారు. బుధవారం భీమిలి ఆర్‌డిఒ సంగీత్ మాధుర్, ఎసిపి అన్నెపు నరసింహమూర్తి, తహశీల్దార్ శీను బాబు గ్రామానికి వచ్చి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్. మూర్తి పాల్గొని మాట్లాడుతూ ప్రకృతిని ధ్వంసం చేసే ఇలాంటి డేటా సెంటర్లు పచ్చని పంట పొలాల్లో కాకుండా వేరే చోట ఏర్పాటు చేసుకోవాలన్నారు. గూగుల్ సెంటర్ కోసం భూములను ఇవ్వబోమని, ఉద్యోగాలు, పరిహారం వద్దని పంటపొలాలే కావాలంటూ రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సంగీత్ మాధుర్ మాట్లాడుతూ భూములిచ్చిన రైతులకు పరిహారంతోపాటు ఉద్యోగావకాశాలను కల్పిస్తామని నచ్చజెప్పినారైతులు అంగీకరించలేదు. కార్యక్రమంలో సిపిఎం భీమిలి జోన్ సహాయ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు దళిత రైతులు పాల్గొన్నారు

విద్యార్థుల జ్వర మరణాలపై పరిశీలన



బాధిత విద్యార్థులతో మాట్లాడుతున్న జెవివి, ప్రజారోగ్యవేదిక నేతలు

ప్రజాశక్తి గాజువాక : హెపటైటిస్ బారిన పడి విశాఖ కెజిహెచ్, పార్వతీపురం ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థులను బుధవారం జన విజ్ఞాన వేదిక, ప్రజారోగ్య వేదిక నాయకుల బృందం పరామర్శించింది. ఇటీవల మన్యం పార్వతీపురం జిల్లా కురుపాంలో రెసిడెన్షియల్, ఏకలవ్య పాఠశాలలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు హెపటైటిస్‌తో మృతి చెందగా, పలువురు అస్వస్థతకు గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.

ముందుగా కెజిహెచ్‌లో బాధిత విద్యార్థినులను పరామర్శించి, ఆరోగ్యంపై ఆరా తీశారు. వారికి అందుతున్న వైద్యసేవలను, వ్యాధి ప్రబలడానికి కారణాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తర్వాత జెవివి, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర సభ్యులు డాక్టర్ ఎం.రమేష్‌కుమార్, ప్రజా ఆరోగ్య వేదిక ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జెవివి రాష్ట్ర కోశాధికారి జి.మురళీధర్, విశాఖపట్నం జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ పాలూరు లక్ష్మణస్వామి బృందం పార్వతీపురం చేరుకొని, అక్కడి ఆసుపత్రిలోని బాధితులను పరామర్శించారు. మన్యం జిల్లా శాఖ అధ్యక్షులు సార్తి మహేశ్వరరావు, రేవళ్ళ సతీష్ రాజులతో కలిసి కురుపాం రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అందుబాటులో లేకపోవడంతో, ఫోనులో డాక్టర్ రమేష్ మాట్లాడి అన్నివిషయాలను అడిగి తెలుసుకున్నారు,

పట్టుదలతో కృషి చేస్తే నిర్దేశిత లక్ష్య సాధన

ప్రజాశక్తి -తగరపువలస : విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధనకు పట్టుదలతో కృషి చేయాలని పలువురు వక్తలు విద్యార్థులకు పిలుపు నిచ్చారు.. బుధవారం చిట్టివలస బొగ్గు రోడ్డులోని శ్రీకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పొందూరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. మధుసూదన రావు మాట్లాడుతూ, భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలబడాలంటే, ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రత్యేక అతిథి భవానీ విద్యాసంస్థల కరస్పాండెంట్ అన్నెపు లోహితుడు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. శ్రీకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ బి నరసింగరావు అధ్యక్షతనకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె సతీష్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె సింహాచలం, జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల అకడమిక్ ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి



ఫ్రెషర్స్ డే వేడుకల్లో కరస్పాండెంట్, అధ్యాపకులు

18న భెల్ ఉద్యోగులకు దీపావళి బోనస్

ప్రజాశక్తి-గాజువాక : భెల్ ఉద్యోగులకు దీపావళి బోనస్‌గా రూ.20వేలు చొప్పున ఈనెల 18న చెల్లించనున్నట్లు ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు జిటిపి ప్రకాష్ తెలిపారు. బుధవారం భెల్ సిఎండి, ఉన్నత యాజమాన్యంతో ఆన్‌లైన్ సమావేశంలో జాయింట్ నెగోషియేషన్ కమిటీ (జెఎన్‌సి) చైర్మన్, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి, జెఎన్‌సి సభ్యులు, సిఐటియు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి, తపన్‌సేన్, ఇతర జాతీయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో ఈనెల 18న ఉద్యోగులకు రూ. 20వేల దీపావళి బోనస్ చెల్లించనున్నట్లు ప్రకటించారన్నారు. ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు, జిటిపి ప్రకాష్, సీతన్న నాయుడు, కె నారపరెడ్డి, వి ఆనందరావు, కె విజయ్ కుమార్, మురళీశ్వరరావు, హెచ్ భోగేష్, అల్లి అప్పలనారాయణ, అల్లు అప్పారావు, పి కనకరావు, డి నరసింహారావు, జి అచ్చెన్నాయుడు ఉన్నారు.

ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష



సమీక్షిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : గోపాలపట్నం 30 పడకల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని బుధవారం ప్రభుత్వ విప్, కమిటీ చైర్మన్ గణబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఆసుపత్రిని రోజూ సగటున 350మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని, నెలకు 30 నుంచి 35 వరకు ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. గుండెపోటుకు గురైన రోగులకు గోల్డెన్ హవర్‌లో వేయాల్సిన రూ.45వేలు విలువచేసే టెనెక్ట్‌ప్లేస్ ఇంజిక్షన్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిటిసి, రోగులకు కొత్తగా ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సమావేశంలో డిసిహెచ్ డాక్టర్ శంకర్ ప్రసాద్, సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, జెడ్‌సి శంకరరావు, కమిటీ సభ్యులు మజ్జురి శ్రీనివాస్, త, నాగమణి, వైద్యబృందం, సిబ్బంది పాల్గొన్నారు.

17నుంచి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఆనందపురం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 24 వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు హెచ్‌ఎం కామేశ్వరరావు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్, చెస్ వంటి విభాగాల్లో ఈ నెల 17, 18 తేదీలలో మండల స్థాయి పోటీలు, అనంతరం 21 నుండి 23 వరకు ఐదు మండలాల డివిజన్ స్థాయి పోటీలు అండర్-14, 17 విభాగాలలో బాలబాలికలకు వేర్వేరుగా జరుగుతాయన్నారు. ప్రభుత్వ, గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ఎలిజిబిలిటీ ఫారమ్ సమర్పించాలని హెచ్‌ఎం కామేశ్వరరావు తెలిపారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి



మాట్లాడుతున్న ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి- సీతమ్మధార: బలవంతపు భూసేకరణను ప్రభుత్వం ఆపాలని ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. బుధవారం పౌర గ్రంథాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఉద్యమాల సమాహారమే 'ఆంధ్ర ఉద్యమాల ఐక్య వేదిక అని పోరాట సంఘాల నాయకులు వెల్లడించారు.' రాష్ట్రంలో జరుగుతున్న భూ దోపిడీకి వ్యతిరేకంగా అన్ని ఉద్యమాల్ని ఏకతాటిపై తెచ్చి బలోపేతం చేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కూటమి ప్రభుత్వ భూ దోపిడికి అధికశాతంఉత్తరాంధ్ర బలైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. , ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్టుకు 3వేల ఎకరాలు, విజయనగరం జిల్లా ఎస్.కోట ప్రాంతంలో జిందాల్ ఎంఎస్ఎంఇ పార్కుకు 1500 ఎకరాలు, వెన్నెలవలసలో ప్రాణాంతక థర్మల్ పవర్ ప్లాంట్‌కు 2వేల ఎకరాలు, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు 5వేల ఎకరాలు సేకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక టిసిఎస్, ఉర్సా క్లస్టర్లకు కేవలం99 పైసలకే ఎకరం భూమి ఇవ్వడం దేశంలో మరే రాష్ట్రంలోనూ జరగలేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు రూ.16లక్షల కోట్లను మాఫీ చేసిన కేంద్రం, విశాఖ ఉక్కుకు రూ.33వేల కోట్ల మాఫీకి ముందుకు రాకపోవడం దారుణమన్నారు. రైతుల భూములన్నీ లాక్కొని, కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాన్ని ప్రభుత్వ విడనాడాలని, ఏ ప్రాజెక్టును తీసుకు రావాలన్నా ముందుగా స్థానిక ప్రజలతో చర్చించాల్సిందేనని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక్ కన్వీనర్ వివిఎస్ మహదేవ్, ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వివి రమణమూర్తి, అంబుజా సిమెంట్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధి న్యాయవాది పల్లా కార్తీక్, పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఎం లక్ష్మి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, ఏఐయుటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రమీల, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీపుల్స్ లాయర్స్ న్యాయవాది కె ఎస్ చలం, స్టీల్ ప్లాంట్ యూజ్ నాయకులు కె.పరంధామయ్య పాల్గొన్నారు.

మత్స్యకారులను దగా చేస్తున్న ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

బల్క్ డ్రగ్ పార్కు ఆపేస్తామని రాష్ట్ర హోంమంత్రి, జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చి, మరో వైపు బల్క్ డ్రగ్ పార్కులోని పరిశ్రమలు నుండి వెలువడే పారిశ్రామిక రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడుదల చేసేందుకు మెరైన్ ఔట్‌పాల్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించి మత్స్యకారులను దగా చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంపెనీల నుండి వెలువడే వ్యర్థాలను సముద్రంలోకి పంపేందకు 52.70 లక్షల లీటర్లు మిరైన్ ఔట్‌ఫాల్ పనులను సంబంధించి కాంట్రాక్టర్లు టెండర్లు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడమంటే మత్స్యకారులను, స్థానిక ప్రజలను మోసం చేయడమే అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 6న నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో బల్క్‌డ్రగ్ పార్కు వద్దని యావత్ ప్రజానీకం తెలియజేశారని గుర్తు చేశారు. బల్క్‌డ్రగ్ పార్కుకు ఇప్పటి వరకు పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులు లేవని, దీని నిర్మాణ పనులకు కాలుష్య నియంత్రణ అనుమతులు లేవని, భూముల సేకరణ కూడా పూర్తిగా జరగలేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో చట్ట విరుద్ధంగా పైపులైన్స్‌కు టెండర్లు పిలవడం చట్టాలను ఉల్లంఘించడమేన్నారు. ఇప్పటికే హెటిరో పరిశ్రమ వ్యర్థ రసాయనాల వల్ల మత్స్యకారుల ఉపాధి దెబ్బతిని వలసలు పోతున్నారని, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాతకమైన జబ్బులబారిన పడుతున్నారని తెలిపారు. ఇప్పుడు వందలాది రసాయన పరిశ్రమలు పెట్టి వాటి వ్యర్థాలను సముద్రంలోకి వదిలితే మత్స్యకారుల ఉనికే లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రజలు, మత్స్యకారుల మనోభావాలను గుర్తించి బల్క్‌డ్రగ్ పార్కును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోటేశ్వరరావు, చిత్రంలో శ్రీరామ్, శంకర్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ, జెవివి, యుటిఎఫ్ నేతలు

చెకుముకి సైన్సు సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మునగపాక : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నాలుగు స్థాయిల్లో నిర్వహిస్తున్న 'చెకుముకి సైన్స్ సంబరాలు' గోడ పత్రికను మండల విద్యాశాఖ అధికారి బుద్ద శివన్నాయుడు, జెవివి నాయకులతో కలసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు మాట్లాడుతూ 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్టు స్కూల్ స్థాయిలో అక్టోబర్ 18న, మండల, పట్టణ స్థాయిలో నవంబర్ 1న, జిల్లా స్థాయిలో నవంబర్ 23న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూ.10 రుసుము చెల్లించి మండలంలో వున్న ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ విద్యార్థులందరూ ఈ చెకుముకి సంబరాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రేబాక రవి, దాడి వెంకట రామప్పారావు, మాడం జోగారావు, ఆడారి సతీష్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ సురక్ష యాప్‌తో లిక్కర్ క్వాలిటీ తెలుసుకోవచ్చు


వి.సుధీర్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మనం కొనుగోలు చేసిన లిక్కర్ సరైనదా? కాదా అనేది తెలుసుకోవచ్చని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి సుధీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ఈ సురక్ష యాప్‌ను వినియోగదారుల కోసం అందుబాటులోకి తెచ్చిందని, ఈ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. లిక్కర్ బాటిల్ మూతపై అతికించిన హెచ్ఇఎల్ అనే స్టిక్కర్‌పై క్యూఆర్ కోడ్ కేవలం లిక్కర్ బాటిల్ స్కాన్ చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. బీరు బాటిళ్లు స్కాన్ చేసేందుకు వీలుపడదని, బీరు బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ ఆయా తయారీ కంపెనీలు మాత్రమే వేస్తాయని తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం-2025 సందర్భంగా తుమ్మపాల అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ఎన్ సూర్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. సైకిల్ ర్యాలీ, తల్లిదండ్రుల, పిల్లల సెల్ఫీ ఫోటోలు కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసిడిపిఓ టి.శశికళ, సూపర్వైజర్ సిహెచ్ కృష్ణవేణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యలమంచిలి : స్థానిక గురప్ప కల్యాణమండపంలో జరిగిన 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొని మాట్లాడారు. మంచి ఆహారపు అలవాట్లు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న బాలాజీ

ప్రజాశక్తి-అనకాపల్లి : ఉమ్మడి విశాఖ డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ ధర్మకర్తలు సత్కరించారు.


తిరుమలలో కుటుంబ సభ్యులతో కోట్ని బాలాజీ


ఫిర్యాదులు స్వీకరిస్తున్న డాక్టర్ సత్యనారాయణ

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-సబ్బవరం : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ అన్నారు. స్థానిక విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రం-1లో బుధవారం జరిగిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెస్సల్ ఫోరమ్‌ను ప్రత్యక్షంగా గానీ, ఆన్‌లైన్ ద్వారా గానీ, లేదా పోస్టు ద్వారా గానీ సంప్రదించి సత్వరంగా పరిష్కారం పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ముందుగా కాండ్రేగుల వెంకట రమణ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలు సకాలంలో పరిష్కారం కాకపోతే, ఆ ఫిర్యాదు పూర్వాపరాలను సమాచారం హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంబంగి రామకృష్ణ మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథకం ద్వారా సబ్సిడీతో సౌర ప్యానెల్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చని చెప్పారు. సబ్బవరం సబ్‌డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను టోల్ ఫ్రీ నంబర్ 1912కి ఫోన్ చేసి వెంటనే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఇరువాడ పంచాయితీ శివారు గణపతి నగర్‌కు చెందిన రేసుపూడి రమణ తమ గ్రామ పరిధిలోని విద్యుత్ బిల్లులు, సర్వీసులు గణపతి నగర్ పేరున ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ ఇంజనీర్, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బెల్ట్ షాపులు రద్దు చేయాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులను రద్దు చేసి, గీత కార్మికులను ఆదుకోవాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర దేవుడు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల గీత కార్మికులు, నిరుపేదలు జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని, వాళ్లు సంపాదించిన సొమ్ము అంతా మద్యానికి దారిపోస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే అన్ని ప్రజా సంఘాలు, మహిళా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమ చేస్తామని హెచ్చరించారు. గీత కార్మికులందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలని, వృత్తి రక్షణ కోసం తాటినార, తాటిబెల్లం పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో వీఆర్వో, సర్పంచ్, సొసైటీ అధ్యక్షులు ద్వారా కమిటీ ఏర్పాటు చేసి అక్రమ మద్యం అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టి రమణ, శెట్టి ఫకీరు, శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఖాశీం, రామకుమార్‌లకు ఉత్తమ కరస్పాండెంట్ పురస్కారాలు


డాక్టర్ ఖాశీమ్‌కు పురస్కారం అందిస్తున్న విసి తదితరులు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయనగరం జిల్లా గజపతినగరంలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న కె.కోటపాడు అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీంకు ఉత్తమ కరస్పాండెంట్ పురస్కారం అందజేశారు. శ్రీసత్య సాయి దివ్యామృతం ఆధ్వర్యంలో బాలాజీ విద్యా సంస్థలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధి దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు, గౌరవ అతిథులు టీచర్స్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, పాఠశాల విద్యాశాఖ ఆర్‌జెడి బి.విజయభాస్కర్ చేతుల మీదుగా డాక్టర్ ఖాశీం పురస్కార పత్రం అందుకున్నారు. ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న డాక్టర్ ఖాశీంకు అయ్యన్న స్కూల్ ఉపాధ్యాయులు, జూనియర్, డిగ్రీ కాలేజీల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

కశింకోట : మండలంలోని తాళ్ళ పాలెం శ్రీగాయత్రి ప్రైమరీ అండ్ హైస్కూల్ కరస్పాండెంట్ బత్తిన రామకుమార్ బుధవారం స్టేట్ బెస్ట్ కరెస్పాండంట్ పురస్కారాన్ని అందుకున్నారు. గజపతినగరం బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో టీచర్స్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు రామ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.


రామకుమార్‌కు పురస్కారం అందిస్తున్న దృశ్యం

ఇంటి పన్నుల వసూళ్లలో అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

ప్రజాశక్తి-దేవరాపలి : దేవరాపల్లి పంచాయతీలో ఇంటి పన్నులు వసూళ్లలో జరిగిన అవినీతిపై సమగ్రమైన దర్యాప్తు జరిపించి అసలు దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మునగపాక నుంచి దేవరాపల్లికి బదిలీపై వచ్చిన బిల్ కలెక్టర్ మరో మారు వక్రబుద్ధికి పాల్పుడ్డారన్నారు. ఇంటి పన్నులు వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించకుండా స్వాహాలో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లు స్పష్టంగా అర్ధమౌతుందని పేర్కొన్నారు. ఈ విషయమై పంచాయతీ ఇఒ, ఎంపీడీవో వేర్వేరుగా జిల్లా పంచాయతీ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా, అధికార పార్టీ అండ దండలు ఉండడంతోనే ఈ బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని తెలిపారు. పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూలు కావాల్సి ఉండగా, ఈ ఏడాది మే 25 వరకు రూ.6 లక్షలు మాత్రమే బ్యాంక్‌లో జమ చేశారని, మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్ప పూర్తి స్థాయిలో స్పష్టత రాదని పేర్కొన్నారు. పంచాయతీలో ఇప్పటికే ఇరిగేషన్ భూములకు గ్రామ కంఠాలకు ఇంటి నిర్మాణ అనుమతులు పేరిట పెద్ద ఎత్తున కొందరు అనధికారికంగా వసూళ్లకు పాల్పుడుతున్నారని తెలిపారు. గతంలో బాత్ రూముల కుంభకోణంలో పంచాయతీ ఇఓ సస్పెండ్ అయ్యారని గుర్తు చేసారు. ఇలా ఎంతో మంది అధికార పార్టీ నాయకులు చేతుల్లో బలైపోతున్నారని తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించుకోవాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కల్పించాలంటే ఖాళీగా ఉన్న గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను తక్షణమే నియమించుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పూర్ణిమాదేవి అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ - ప్రజావేదిక బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని చంద్రయ్యపేట, కే సంతపాలెం, ఆర్లే, ఆనందపురం, ఏ భీమవరం, ఎల్‌వి పాలెం, దాలివలస గ్రామాల్లో నిబంధనల అనుసరించి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 2024- 25 సంవత్సరంలో రూ.22 కోట్లతో 1392 పనులు చేపట్టినట్లు తెలిపారు. సామాజిక తనిఖీ సందర్భంగా వర్క్ బుక్‌లో అక్కడక్కడ తేడాలు కనిపించాయని, వాటిని వెంటనే సరిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ విజిలెన్స్ అధికారి దేవిశ్రీలలిత, ఎస్డిఎం సత్యనారాయణ, ఎస్ఆర్పి చిరంజీవి, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, ఎంపీడీవో సాంబశివరావు, ఏపీవో అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



రుణం అందజేస్తున్న పిఎసిఎస్ ఛైర్మన్ సత్యనారాయణ

రైతులకు వ్యవసాయ రుణాలు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని తురకలపూడి పిఎసిఎస్ ద్వారా సంఘం సభ్యులకు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం వ్యవసాయ రుణాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ ఛైర్మన్ కోట సత్యనారాయణ మాట్లాడుతూ సభ్య రైతులకు రూ.50 లక్షల రుణాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కరణం నారాయణమూర్తి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీను, తురకలపూడి పిఎసిఎస్ సిఈఓ సత్యనారాయణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైవాడ కుడి కాలువకు గండి

ప్రజాశక్తి-దేవరాపల్లి : రైవాడ జలాశయం నుంచి దిగువ ఆయకట్టుకు నీరందించే కుడి ప్రధాన కాలువకు సోమవారం అర్ధరాత్రి గండి పడింది. దీంతో కలిగొట్ల ఛానెల్ పరిధిలో పది ఎకరాల వరి, సరుగుడు తదితర పంటలు ముంపునకు గురయ్యాయి. తరువ ఆనకట్ట వద్ద ఏర్పాటు చేసిన మదుం మార్గం ద్వారా రోజూ 50 క్యూసెక్కుల నీటిని ఈ కాలువ ద్వారా సరఫరా చేస్తున్నారు. ఆనకట్ట దాటి సుమారు అర కిలోమీటరు దూరంలో కాలువ ఎడమ గట్టుకు దాదాపు 50 మీటర్ల పొడవున భారీ గండి ఏర్పడింది. దీంతో నీరు పొలాల్లోకి చొరబడి పంటలను దెబ్బతీసింది. కొంత నీరు నేరుగా శారదానదిలో కలిసిపోతోందని రైతులు తెలిపారు. ఈ నీటి కారణంగా పంటలు ఒక్క రాత్రిలో మునిగిపోయాయని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే మరిన్ని పంటలు నష్టపోతాయని వాపోయారు. జలవనరుల శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని తాత్కాలికంగా నీటి ప్రవాహాన్ని తగ్గించి మరమ్మతు పనులు చేపట్టారు. శాశ్వత పరిష్కారం కోసం గట్టి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కాలువ గట్టులను బలపరచాలని రైతులు కోరుతున్నారు.

ఓట్ చోర్‌పై సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కె.కోటపాడు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల ఆదేశాల మేరకు ఓట్ చోర్‌పై ఆ పార్టీ నాయకులు బుధవారం మండల కేంద్రంలోని రెల్లివీధిలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పడాల కొండలరావు మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పాలిస్తున్న ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోతున్నాయని, భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు గుర్తించి పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యేసు రాజు, వడ్డాది కోటేశ్వరరావు, పరదేశి పాల్గొన్నారు.

వరి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-యలమంచిలి : వ్యవసాయాధికార్లు, శాస్త్రవేత్తలు కలిసి మండలంలోని వరి పొలాలను బుధవారం సందర్శించారు. కట్టుపాలెం, కొత్తపాలెంలో తెగుళ్లకు గురైన వరి పంటలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. దోమ కాటు, కేసు వాము, వరి నల్లి, పాసి తెగుళ్ల గమనించినట్టు చెప్పారు. వ్యవసాధికార్ల సూచన మేరకే పురుగు మందులు పిచికారీ చేయాలన్నారు. ఇవి పంటను పెద్దగా నష్టపరిచే తెగుళ్ల కానప్పటికీ మోనోక్రోటుఫాస్2 ఎంఎల్, విప్రోనిల్ 1.6 ఎంఎల్, ఒక లీటరు నీటిని కలిపి ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. పొట్టదశకు ముందు ఎకరాకు 15 కేజీల యూరియాతోపాటు, 15 కేజీల పొటాష్ ఎరువు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.మోహనరావు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ భవాని, బిసిటి కెవికె శాస్త్రవేత్త శ్రీహరి, అరుణ,పాల్గొన్నారు.



వరి పంటకు తెగుళ్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

17న ధర్నాలను జయప్రదం చేయండి

ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ

ప్రజాశక్తి-చోడవరం

విద్యుత్ కార్మికుల సమస్యలపై ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు విద్యుత్ సౌధ్‌లో పవర్ జెఎసితో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు దీక్ష, ఏఈ కార్యాలయాల ఎదుట ధర్నాలు, బైఠాయింపులు వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు చోడవరం సబ్ స్టేషన్ వద్ద కమిటీ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15న జరగాల్సిన సమ్మె చర్చల నేపథ్యంలో వాయిదా పడినట్లు చెప్పారు. ప్రభుత్వం హామీలు ఇస్తున్నా సమస్యలను నిర్దిష్టమైన సమయంలో పరిష్కరిస్తామనే స్పష్టత లేదని, కీలకమైన కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలనే అంశంపై యాజమాన్యం చేతులెత్తేసిందని పేర్కొన్నారు. నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంవత్సరానికి రూ.192 కోట్లు మిగులుతాయని లెక్క తేల్చిన యాజమాన్యం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి జేఎల్ఎం2లకు న్యాయం చేసేందుకు వచ్చిన ఇబ్బందులు ఏమిటన్నారు. చర్చల పేరుతో, కమిటీల పేరుతో మసిపూసి మారేడు కాయ చేసే పద్ధతులు ఆపాలన్నారు. 17న చర్చలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు, 30 వేల మంది ఉద్యోగులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్ట్రగుల్ కమిటీ అధ్యక్షులు వేపాడ సత్యనారాయణ, రీజనల్ ప్రెసిడెంట్ ప్రేమ చంద్రశేఖర్, సెక్రెటరీ ఆర్ సత్యారావు, స్టేట్ ఆఫీస్ బేరర్ పి.శ్రీనివాసరావు, జిల్లా ఆఫీస్ బేరర్ కె.నాగప్పారావు, సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు, ఎస్వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

రోడ్డు విస్తరణ నిర్వాసితులకు

2013 చట్టం ప్రకారం పరిహారమివ్వాలి



ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితుల సంఘం నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి : అచ్చుతాపురం -అనకాపల్లి రోడ్డు విస్తరణలో భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు టిడిఆర్ బాండ్లు కాకుండా 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని, హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని నిర్వాసితుల సంఘం నాయకులు బుధవారం ఆర్డిఓ షేక్ ఆయిషాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని గ్రామసభలు నిర్వహించి ఇప్పుడు భూములు, ఇళ్ల స్థలాలకు డబ్బులు చెల్లించకుండా టిడిఆర్‌లు ఇస్తామనడం నిర్వాసితులకు ఏమాత్రం ఉపయోగం లేదని పేర్కొన్నారు. టిడిఆర్ బాండ్లు ఇవ్వాలని వీఎంఆర్డిఏ ఇచ్చే నోటీసులను తిరస్కరిస్తూ ఈనెల 14న హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి కోటేశ్వరరావు, గనిశెట్టి సత్యనారాయణ, నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము, కో కన్వీనర్ కే రామ సదాశివరావు, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, ఎస్ బ్రహ్మాజీ, కాంగ్రెస్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గూగుల్ ఒప్పందంపై సంబరాలు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : గూగుల్ సంస్థతో ఏపి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడంపై టిడిపి ఆధ్వర్యాన బుధవారం అనకాపల్లిలో బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు, కొట్ని రామకృష్ణ, బోడి వెంకట్రావు, కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ థాంక్యూ సీఎం సార్ కార్యక్రమాన్ని మండలంలో తిమ్మాపురంలోని అడ్డరోడ్డు కూడలిలో నిర్వహించారు. విద్యార్థులు, టిడిపి నాయకులు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అమలకంటి అబద్దం, గుర్రం రామకృష్ణ, నల్లపరాజు వెంకటరాజు పాల్గొన్నారు.

నక్కపల్లి : గూగుల్ ఏర్పాటుపై నక్కపల్లిలో నాయకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి పాల్గొన్నారు.

కోటవురట్ల : విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కాశీనాయుడు మాట్లాడుతూ, విశాఖలో గూగుల్ ఏర్పాటుతో పలువురికి ఉపాధి లభిస్తుందన్నారు, కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగన్న నాయుడు, వేచలపు జనార్ధన్, జానకి శ్రీను పాల్గొన్నారు.

పద్మనాభం : ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ, టిడిపి మండల అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో 22 గ్రామపంచాయతీల నుండి వచ్చిన జనసేన,. తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. భారీ ర్యాలీ నిర్వహించారు.



ఆనందపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆనందపురం : గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఒప్పందంతో విశాఖ అభివృద్ధికి కొత్త దిశ తీసుకొస్తుందని తెలుగు యువత నాయకుడు గంటా రవితేజ అన్నారు. బుధవారం ఆనందపురం జంక్షన్ నుంచి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి పాలవలస, పందలపాక మీదుగా తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ భూముల వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

దేశానికి దిక్సూచి కానున్న విశాఖ

యలమంచిలి : ఆంధ్రప్రదేశ్‌కు విశాఖ ఆర్థిక రాజధాని కావడమే కాకుండా భారతదేశ అభివృద్ధికి దిక్సూచిగా మారబోతోందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. ప్రతి బుధవారం నిర్వహించే 'జనవాణి' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో విలేఖర్లతో మాట్లాడారు. గూగుల్ వంటి ప్రతిష్టాత్మక అమెరికన్ దిగ్గజ కంపెనీని విశాఖకు రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పారు. గూగుల్ కార్యకలాపాలు రాంబిల్లి మండలం నుంచి కూడా కొనసాగడం గర్వకారణమన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-మునగపాక : మునగపాక మధ్య వీధిలో బుధవారం సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ దిమ్మల అప్పారావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటకోట సత్యనారాయణ, టెక్కలి రమణ బాబు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా బుధవారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 100కు పైగా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బి.రామ్మోహన్ మాట్లాడుతూ ఆడ దూడలు పుట్టే విధంగా లింగ నిర్ధారణ వీర్యం అందుబాటులో ఉందని తెలిపారు. కార్యక్రమంలో కె.కోటపాడు అసిస్టెంట్ డైరెక్టర్ ఇ.దినేష్ కుమార్, వెటర్నరీ డాక్టర్లు సౌజన్య, మంజూష రాణి, సింహాచలం నాయుడు, ఏహెచ్‌ఏలు రవీంద్ర, త్రినాధ్, సాయికుమార్, మనోజ్ఞ పాల్గొన్నారు.

పరవాడ : విశాఖపట్నం పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ మోపాడ చంద్రశేఖర్ బుధవారం పశు సంవర్ధక విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశుఆరోగ్య శిబిరాలను సందర్శించారు. ముందుగా వాడచీపురుపల్లి పశు వైద్యశాలను, రావాడ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం భరణికం గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధినిరోధక పశు ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పరవాడ సబ్‌డివిజనల్ సహాయ సంచాలకుడు డాక్టర్ రామకృష్ణ కీర్తి, వాడచీపురుపల్లి పశువైద్యుడు డాక్టర్ సురేష్ కుమార్, పశువైద్య సిబ్బంది కల్యాణి, లక్ష్మణ్, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో మండల స్థాయి క్రీడలు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని తవ్వవానిపాలెం హైస్కూల్ గ్రౌండ్ లో ఈనెల 17, 18 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, సెటిల్ బ్యాడ్మింటన్, యోగా, చెస్, అథ్లెటిక్స్ క్రీడలలో మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు మండల ఎస్‌జిఎఫ్ గేమ్స్ కో-ఆర్డినేటర్ అబ్దుల్ రెహమాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల బాలికల అండర్ 14, 17 విభాగాలలో మండల స్థాయి గేమ్స్ సెలెక్షన్స్‌కు మండలంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల నుండి పాల్గొనే క్రీడాకారులు ధ్రువీకరణ పత్రాలు ఎలిజిబిలిటీ ఫామ్, ప్లేయర్స్ ఎంట్రీ ఫామ్, గేమ్ సెంట్రీ ఫామ్, మిడ్ డే మీల్ ఫామ్ నాలుగు ఫారంలు నింపి ప్లేయర్స్‌ని తీసుకు రావలసిందిగా కోరారు. 17న బాలురకు, 18న గర్ల్స్ క్రీడలు జరుగుతాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9502277908 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

బుచ్చయ్యపేట : మండలంలోని సీతయ్యపేట జెడ్‌పి హైస్కూల్‌లో ఈ నెల 17, 18 వ తేదీల్లో స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ కుంచం బాలగణపతి తెలిపారు. సీతయ్యపేట పాఠశాలలో బుధవారం పలు పాఠశాలల పిడిలు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 14 విభాగంలో భాగంగా బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, యోగా, చెస్ అథ్లెట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్ ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించండి

-పలు చోట్ల నిరసనలు



పరవాడలో ఆందోళన చేస్తున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి-పరవాడ : నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేయాలని జరుగుతున్న ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. పరవాడ సినిమా హాల్ జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యాన బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణానికి, ప్రజలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమ వలన మత్స్యకారులు ఉపాధి కోల్పోతారని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, కార్మికులు నాయుడు, బి.శ్రీను, సత్తిబాబు, రమణ, జి అప్పారావు పాల్గొన్నారు.

దేవరాపల్లి : నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ ఉద్యమం నేపథ్యంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజును గృహ నిర్బంధాన్ని ఖండిస్తు బుధవారం ఎపి వ్యవసాయ కార్మికసంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యాన దేవరాపల్లిలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిటి.దొర, డి.శంకర్, సిహెచ్ చిన దేముడు, కాశి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : రాంబిల్లి మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దేవుడు నాయుడు, మత్స్యకార సంఘం నాయకులు ధోని కాసియా, చింతకాయల శివాజీ, యువజన సంఘం నాయకులు, ఎన్.నారాయణరావు, వై.రాము పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్ళపాలెంలో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన ముఠా కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ ఇప్పటికే తానాం, తాడి, అచ్యుతాపురం ప్రాంతంలో మందులు పరిశ్రమల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాకినాడ తీరం తొండంగి వద్ద అక్కడ మత్స్యకారులు, రాజకీయ పార్టీలు వ్యతిరేకించడంతో రాజయ్యపేట తీసుకొచ్చారని తెలిపారు. ఇక్కడి మత్స్యకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, తక్షణమే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

చోడవరం : బల్క్ డ్రగ్స్ పార్క్ ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండిస్తూ చోడవరం కొత్తూరు జంక్షన్‌లో సిఐటియు ఆధ్వర్యాన నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, ఎస్వీ నాయుడు, గణేష్, దేవి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


చోడవరంలో...

కె.కోటపాడు : బల్క్ డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా మండలంలోని ఏ కోడూరు గ్రామంలో సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యాన రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వనుము సూర్యనారాయణ, సిఐటియు మండల కార్యదర్శి ఈ.నాయుడు బాబు, రొంగలి గోపి, బొడ్డు సన్యాసియ్య, సూరెడ్డి ముత్యాల నాయుడు, సిరపరపు రాము పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేయాలని, ప్రజా ఉద్యమంపై ప్రభుత్వం విధించిన నిర్బంధాలను వెంటనే ఎత్తివేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సీపట్నం పెద్దబొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ కూడలిలో బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, ఎం.రాజేష్, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, డి.శివ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, బల్క్ డ్రగ్ పార్క్‌తో పర్యావరణానికి తీవ్రమైన నష్టం, మత్స్యకారుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుందని హెచ్చరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

మాడుగుల: బల్క్ డ్రగ్స్ పార్క్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధాన్ని నిరసిస్తూ మండలంలోని గదబూరులో నిరసన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కే.భవాని. మాట్లాడుతూ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు యం అప్పలరాజును గృహ నిర్బంధంలో ఉంచి కనీస అవసరాలకు కూడా వెళ్ళనీయకుండా చేయడం దుర్మార్గమన్నారు. బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తామంటె జిల్లాలోని మత్స్యకారులు ఊరుకోరని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ప్రజా స్వామ్యంలో నిరసన స్వేచ్ఛగా తెలియ జేసే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు. మత్స్యకారులపైన పదేపదే నిర్భందాలు ప్రయోగించడం అప్రజాస్వామికమన్నారు. ఈ కార్యక్రమంలో శిరగం.అప్పారావు, ఓంద్రు చిలుకుబాబు, చిన్ని దేముడు, శిరగం జగ్గారావు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చీడికాడ: బల్క్‌డ్రగ్ పార్కు వెంటనే రద్దు చేయాలని సిఐటియు నేత దేముడు నాయుడు డిమాండ్ చేశారు. మండలంలోని కోనాం జంక్షన్లో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ, ప్రజలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న మత్స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలు చేపడుతుందని ఇది దుర్మార్గమన్నారు. ఇప్పటికే తానాం, తాడి, అచ్యుతాపురం ప్రాంతంలో మందుల పరిశ్రమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సంఘాల నాయకులపై నిర్బంధాలు తగదన్నారు. ఈ కార్యక్రమంలో బబ్బాది నాగరాజు, కన్నూరు రమణ, చిలకమ్మ, గంగమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

యస్.రాయవరం: బల్క్ డ్రగ్స్‌పై రేవుపోలవరంలో


నర్సీపట్నంలో..

నిరసన నిర్వహించినట్టు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, అలుపెరగని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత అధికారంలో లేనప్పుడు హైటిరో డ్రగ్స్‌తో అనేక రోగాలతో మరణించడం జరుగుతుందని ఆమె అన్నారు అన్నారు. మీరు అధికారం లేనప్పుడు ఒక మాట వచ్చిన తర్వాత ఒక మాట మాట్లాడటం తగదన్నారు. బల్క్ డ్రక్స్ కంపెనీ ఏర్పాటుకు సన్నద్ధమవుతున్న హోమ్ మంత్రి తక్షణమే రాజీనామా చేసి కంపెనీని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగ, కొర్లయమ్మ, దానిమ్మ, ముసలి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే. గోవిందరావు.

రావికమతం: బల్క్ డ్రగ్ ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండిస్తూ బుధవారం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసి గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ, ప్రజా సంఘాల పిలుపుమేరకు బల్క్ డ్రగ్ పార్కును తక్షణమే రద్దు చేయాలన్న ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండిస్తూ రావికమతం మండల కేంద్రంలో చీమలపాడు. పి కొట్నాబెల్లి, గర్నికం గ్రామాల్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.సత్యవతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే. గోవిందరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గేమిల వాసు, కెవిపిఎస్ మండల కార్యదర్శి సూరిబాబు మాట్లాడుతూ, బల్క్ డ్రగ్ పార్క్‌తో ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడతారని, ఇప్పటికే తానాం, తాడి, అచ్యుతాపురం ప్రాంతంలో మందులు పరిశ్రమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గేమిలి రాజు, సింగారపు వలసయ్య తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట: బల్క్ ట్రక్ పార్క్ ని రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు ఈరెల్లి చిరంజీవి ఆధ్వర్యంలో బుధవారం రోలుగుంట మండలంలో నిరసన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలరాజును గృహ నిర్బంధం చేయడం అన్యామన్నారు. ఈ కార్యక్రమంలో నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



చీడికాడలో..


ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు

ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి -చీడికాడ : మండలంలోని బీ.సింగవరం గ్రామంలో నందమూరి తారకరామారావు విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కొప్పుల వెలమ అభివృద్ధి సంక్షేమ చైర్మన్ పివిజి కుమార్, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, మండల ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందించిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

హైస్కూల్‌లో గాంధీ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఏఎల్.పురం జడ్పీ హైస్కూల్లో మహాత్మగాంధీ విగ్రహాన్ని ఆర్యవైశ్య, వాసవీ క్లబ్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ, వాసవి క్లబ్ 26 దేశాలకు విస్తరించిందన్నారు. రూ.100కోట్లతో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ పార్వతి, నాయకులు కుసుమంచిలి వెంకటకృష్ణ, లక్ష్మణరావు, హరికృష్ణ, ఎంఇఒ కృష్ణప్రసాద్, అల్లూరి వాసవీ క్లబ్ అధ్యక్షులు చెక్కా సంతోష్, రామారావు, బొలిశెట్టి పాపారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చేతుల శుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి - యలమంచిలి : మండలంలోని కొత్తపేట, రేగుపాలెం హైస్కూల్లో బుధవారం 'గ్లోబల్ హ్యాండ్ వాష్ డే' నిర్వహించారు. హ్యాండ్ వాష్ లోషన్లు ఎలా వాడాలి అన్న సంగతులు అధికార్లు వివరించారు. దినచర్యలో ఇదొక భాగంగా అలవర్చు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ కె. శ్రీనివాసరావు, ఎంఇఓ ఎం శ్రీనివాస్, ఎంపిహెచ్ఇఓ రేగుపాలెం, కొత్తపేట, హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనందపురం: గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేను పురస్కరించుకొని మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో వెల్లంకి జెడ్‌పిహెచ్ఎస్, చిట్టివలస బాయ్స్ హైస్కూళ్లలో విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ట్రైనింగ్ , మానిటరింగ్ ఆఫీసర్ దూదా రమేష్ పాల్గొని విద్యార్థులతో ఏడు దశలలో హ్యాండ్ వాషింగ్ విధానాన్ని ప్రదర్శింపజేశారు. సబ్బులు, హ్యాండ్ వాష్ లిక్విడ్ ప్యాకెట్లను పాఠశాలలకు అందజేశారు. మ్యాజిక్ బస్ సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని వెల్లంకి హైస్కూల్ హెచ్ఎం రమేష్ అభినందించారు.

గొలుగొండ: స్థానిక కేజీబీవీ పాఠశాలలో బుధవారం ప్రపంచ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్, సీడీపీఓ శ్రీగౌరిలు విద్యార్థులకు చేతులు కడుక్కోవడంపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. చేతులను శుభ్రం చేసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.



చేతులు కడుగుతున్న విద్యార్థులు

పథకాల అమలుపై సమీక్ష

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పథకాల అమలు, పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, గ్రామాల్లో పారిశుధ్యం పనులుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో 27 గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


సమీక్ష చేస్తున శ్రీనివాసరావు

ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా రామారావు

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ మండల ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ రామారావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన పీ.శ్రీనివాసరావు గత నెలలో పదవీ విరమణ చేయడంతో ఈ పోస్టు ఖాళీ అయింది. ఈ మేరకు నర్సీపట్నం తహశీల్దార్‌గా పని చేస్తున్న రామారావును ఇక్కడ ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.





ప్రహరీ దేరాను పరిశీలిస్తున్న గోవిందరావు

బిసి హాస్టల్‌లో ప్రహరీ నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-రావికమతం: మండల కేంద్రంలోని బిసి బాలికల వసతి గృహంలో ప్రహరీ గోడను తక్షణమే నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడి గోవిందరావు డిమాండ్ చేశారు. ప్రహరీ గోడ లేకపోవడంతో ఈనెల 9న 12 మంది బాలికలను పిచ్చికుక్కలు దాడి చేశాయన్నారు. తక్షణమే అధికారులు ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టి, బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు పాడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు

పౌర సరఫరాల గోదాము ప్రారంభం

ప్రజాశక్తి: రావికమతం:మండలంలోని గర్నికం ఫైర్ స్టేషన్ సమీపంలో పౌరసరఫరాల గోదామును బుధవారం చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు, ఎంపీపీ పైల రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. రావికమతం, బుచ్చయ్యపేట మండలాలకు ఎంఎల్ఎస్ పాయింట్ రావికమతం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నేటి వరకు కొనసాగేది. నిర్మాణం పూర్తయి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ నేటి వరకు ప్రారంభానికి నోచుకోలేదు. ఎట్టకేలకు శాసనసభ్యులు రాజు చొరవతో ప్రారంభించారు. గుడ్డిప, మేడివాడ, గర్నికం గ్రామాలలో పలు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ పైలరాజు, పూర్వపు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రాజన కొండ నాయుడు, ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షులు కోమటి శంకర్రావు, సివిల్ సప్లై డిఎం జయంతి, ఎంపీడీవో మహేష్, తహశీల్దార్ అంబేద్కర్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలో రోలుగుంట, కొవ్వూరు గ్రామంలో బుధవారం సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మహా 2024 కార్యక్రమంపై అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహారం, వ్యాధి నిరోధక, విటమిన్ ఎపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డీ.వీరభద్రరావు, ప్రోగ్రాం మేనేజర్ లగుడు వరహాలబాబు, సిబ్బంది కర్రి నాగేశ్వరరావు, మడగల అశ్వని, లక్ష్మి, కిడారి లక్ష్మి, జగతా సాయి, చందక బాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీసుల వలయంలో రాజయ్యపేట



బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎస్పి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటను పోలీస్ బలగాలతో దిగ్బంధించారు. బల్క్ డ్రగ్ పార్క్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు శాంతియుత రిలే దీక్షలు చేపట్టారు. బుధవారం నాటికి 32 రోజులకు ఈ దీక్షలు చేరుకున్నాయి. రాజయ్యపేట వచ్చిన హోం మంత్రి అనిత ను మత్స్యకారులు అడ్డుకోవడం,
ఆదివారం రోడ్డు దిగ్బంధం చేయడం వంటి పరిణామాలు నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు బలగాలు మొహరించారు. నక్కపల్లి నుండి రాజయ్యపేట వరకు ప్రధాన సెంటర్లలో పోలీసులను మొహరించారు. నక్కపల్లి జాతీయ రహదారిపై ఉపమాక జంక్షన్ వద్ద, ఉపమాక మెయిన్ సెంటర్ తోపాటు రాజయ్యపేట వెళ్లే మార్గంలో పలుచోట్ల పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రాజయ్యపేట ప్రాంతంలో పర్యటించారు. బందోబస్తు ఏర్పాటుపై సమీక్షించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ దేవ ప్రసాద్, డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు ఉన్నారు.

నాయకులపై ఆంక్షలు విధించి అడ్డుకోవద్దు డీఎస్పీ శ్రీనివాసరావుకు వినతి

నక్కపల్లి:మండలంలో రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ను వ్యతిరేకిస్తూ తాము చేపట్టిన శాంతియుత రిలే దీక్షలకు సంఘీభావం తెలిపేందుకు వస్తున్న నాయకులపై ఆంక్షలు విధించి, అడ్డుకోవద్దు అని కోరుతూ డిఎస్పి శ్రీనివాసరావుకు బుధవారం మత్స్యకారులు వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, దాట్ల ఉమాదేవిలను ఏడు రోజులపాటు గృహ నిర్బంధం చేశారని, రాజయ్యపేట రాకుండా పోలీసులు ఆంక్షలు విధించారన్నారు. ఆంక్షలను తొలగించి, తమ ఆందోళనకు మద్దతు తెలుపుతున్న వారిని అడ్డుకోవద్దని డీఎస్పీ శ్రీనివాసరావుకు మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు.

32 రోజుకు మత్స్యకారుల రిలే దీక్షలు

నక్కపల్లి:అభివృద్ధి పేరుతో బల్క్ డ్రగ్ ఏర్పాటు చేసి తమ జీవితాలను నాశనం చేయొద్దని మత్స్యకారులు అన్నారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు బుధవారం నాటికి 32 రోజుకు చేరింది. బల్క్ డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ తదితర నాయకులు మత్స్యకారుల ఉద్యమానికి సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంగల వెంకటరావు మాట్లాడుతూ, ప్రస్తుత హోం మంత్రి వంగలపూడి అనిత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా, అధికారం వచ్చిన తర్వాత ఒకలాగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కంపెనీ కాలుష్యానికి సంబంధించి ఆమె మాట్లాడిన మాటలను వినిపించారు. మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని బల్క్ డ్రగ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, ఎస్ రాయవరం మండలం వైస్ ఎంపీపీ అప్పన్న, వైసిపి నాయకులు తళ్ల భార్గవ్, గోవింద్, మత్స్యకార నాయకులు మైలపల్లి మహేష్, పిక్కి తాతీలు, వై.నాగేష్, డి.నానాజీ, సోమేష్, జి.స్వామి, కె.వెంకటేష్, కాశీ, మాధవరావు, కాశి, శ్రీను, రాంచరణ్, బైరాగి రాజు పాల్గొన్నారు.



దీక్షలు చేపడుతున్న మత్స్యకారులు

ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు పంపిణీ

ప్రజాశక్తి-రావికమతం:మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు, ఎంపీపీ పైల రాజు చేతుల మీదుగా గృహ లబ్ధిదారులకు ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు అందజేశారు. మండలంలో కొమెర, కవగుంట, కొత్తకోట, చీమలపాడు తదితర గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు సీలింగ్ ఫ్యాన్లు, రెండు విద్యుత్తు బల్బులు అందజేశారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 1,50,000 నిధులు మంజూరు చేయగా అందులో 5,750 సీలింగ్ ఫ్యాన్లు, బల్బులకు కేటాయించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, ఇప్పటికే ప్రభుత్వం అనేక రకాల ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, మాజీ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజన్న కొండ నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు ఎంపీడీవో మహేష్, తహసిల్దార్ అంబేద్కర్, గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాసు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-పెదబయలు: వెలుగు వివోఎల ఐక్య పోరాట ఫలితమే మూడు సంవత్సరాల కాలపరిమితి సర్కిలర్ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని సిఐటియు అల్లూరి జిల్లా నాయకులు బోండా సన్నీబాబు తెలిపారు. పెదబయలు మండల కేంద్రంలో అగ్రికల్చర్ ఆఫీస్ ఆవరణలో మండలంలో వెలుగు లో పనిచేస్తున్న వివోఏల అభినందన సభ జరిగింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా వివోఏలు అనేక రకాల ఆటు పోట్లకు రాజకీయ ఒత్తిళ్లకు గురై అతి తక్కువ గౌరవ వేతనంతో గ్రామస్థాయిలో పనిచేస్తూ సేవలందిస్తున్న వెలుగు వివోఏలకు దీర్ఘకాలికమైన సమస్యలు పరిష్కారం చేసే దాంట్లో అనేక ప్రభుత్వాలు మారినప్పటికీ వివోఎల తలరాతలు మాత్రం మారలేదన్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వానికి దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫైవ్ జి ఫోన్లు వెంటనే ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పోరాట ఫలితంగా కూటమి ప్రభుత్వం దిగివచ్చి మూడు సంవత్సరాలు కాలపరిమితి సర్కిలర్ ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రాబోయే కాలంలో అందరూ ఐక్యంగా ఉండి పోరాటం నిర్వహించాలన్నారు.



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

జీవన ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని శరభవరం గ్రామంలో వ్యవసాయశాఖ, కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి శాస్త్రవేత్తలు సమక్షంలో శిక్షణా కార్యక్రమం, ప్రదర్శన క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, రసాయనిక ఎరువులు వేయడంతో భూమి నిస్సారమవు తుందన్నారు. భూమి సారవంతంగా మారడానికి, జీవన ఎరువుల ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రాజకుమార్, సౌజన్య, నర్సీపట్నం ఏడిఎ శ్రీదేవి, ఆత్మ బిటిఎం కిశోర్, రోలుగుంట ఏవో చిరంజీవి పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి -మాడుగుల:ఆర్యవైశ్యుల అభ్యున్నతికి, సంక్షేమానికి విశిష్ట కృషి చేస్తున్నట్టు అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ చెప్పారు. రెండు రోజుల ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన మాడుగుల చీడికాడ మండలాల్లో వివిధ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గతం కన్నా ఈ ఏడాది అత్యధిక సంఖ్యలో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది 52 కార్యక్ర మాలు తీసుకున్నామని చెప్పారు. వీటి ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, నిరుద్యోగ యువకుల సౌకర్యం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల కోసం కుట్టు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని చెప్పారు. వాసవి కుటుంబ సభ్యులు మృతి చెందితే తక్షణ సాయం కింద 25 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. కింతలి, గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తో కలిసి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తుందని చెప్పారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు కే గున్నయ్య శెట్టి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు ఎస్ శ్రీను, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కే.పూర్ణిమ, ఎంపీపీ టి వి రాజారాం, జిల్లా అధికారులు ఎస్ కన్నయ్య శెట్టి, పి మోహన్ రావు, అనబడే హరిబాబు, ఎన్ గున్నయ్య శెట్టి,ఎం అర్జునరావు,రీజనల్ చైర్మన్ పి నానాజీ,జోన్ చైర్మన్ పి.మాధవి, సతీష్ పాల్గొన్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



నక్కపల్లి సిఐగా మురళి

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లి సిఐగా జే మురళి బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. విశాఖపట్నం రేంజ్ (వి ఆర్) నుండి నక్కపల్లి స్టేషన్ కు సిఐగా బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన కుమారస్వామి మత్స్యకారులు తలపెట్టిన బల్క్ డ్రగ్ ఉద్యమ పరిణామాల దృష్ట్యా ఆయన్ను వి ఆర్ లో ఉంచిన విషయం తెలిసిందే.